క్లుప్తంగా

115 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 0 నుంచి 18 ఏళ్లు నిండిన 115 మందికి బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన పరికరాలు అందజేసేందుకు వారి వివరాలను నమోదు చేసినట్లు ఏఎంఓ లక్ష్మీనారాయణ తెలిపారు. వైద్యులు రాజేంద్ర ప్రసాద్, రెడ్డి భార్గవ, నీలా మేరీ, ఎంఈఓ పేడాడ దాలినాయుడు, ఐఈడీ ఉపాధ్యాయులు కృష్ణవేణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గుర్తింపు

● ఎమ్మెల్సీ నర్తు రామారావు



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

పోలాకి: రాష్ట్రంలో యాదవులతోపాటు అన్ని వర్గాల వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే గుర్తింపు లభించిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. పోలాకి మండలంలో నరసన్నపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నర్తు పాల్గొన్నారు. వెనుకబడిన అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, రాజ్యాధికారం బీసీల చేతిల్లోకి తెచ్చిన నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. కృష్ణదాస్ నాయకత్వంలో జిల్లాలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందన్నారు.

సీఆర్పీఎఫ్ జవాన్ కుటుంబానికి పరామర్శ



సీఆర్‌పీఎఫ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పారామిలటరీ జిల్లా సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సోంపేట మండలం జీడిపుట్టుగ గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ చెల్లూరి చైతన్య మృతిచెందారు. ఆ కుటుంబాన్ని జిల్లా పారామిలటరీ అసోసియేషన్ ప్రతినిధులు యాళ్ల అప్పలనాయుడు, గంగిట్ల శ్రీనివాస్, రవి, మాధవరావు తదితరులు బుధవారం పరామర్శించారు. వీరు నరసన్నపేటలో విలేకర్లతో మాట్లాడుతూ చైతన్య మృతి బాధాకరమన్నారు. జిల్లా సంఘం ఆ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. సీఆర్పీఎఫ్ అధికారులు వెంటనే స్పందించి చైతన్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

ఏసీఎఫ్ఐ కార్యదర్శిగా గొండు



గొండు రమణమూర్తి

సరుబుజ్జిలి: ఏసీఎఫ్ఐ (అవినీతి నిరోధక ఫౌండేషన్ ఇండియా) జిల్లా కార్యదర్శిగా ఆమదాలవలస నియోజకవర్గ సామాజిక సేవా ప్రతినిధి గొండు రమణమూర్తిని నియమించారు. ఈ విషయాన్ని రమణమూర్తి బుధవారం తెలియజేశారు. ఏసీఎఫ్ఐ రాష్ట్ర ప్రెసిడెంట్ షేక్‌రాజిక్, వైస్‌ప్రెసిడెంట్ కోసూరి శ్రీనివాసరావు, కన్వీనర్ సురేష్ ఆధ్వర్యంలో విశాఖపట్నం కార్యాలయంలో నియామకపత్రం అందుకున్నట్లు తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తానన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



జమ్ము కూడలి వద్ద కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహన తనిఖీలను అధికారులు ముమ్మరం చేశారు. నరసన్నపేట డీటీ గాయిత్రి ఆధ్వర్యంలోని స్క్వాడ్ బృందం బుధవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జమ్ము కూడలి, సత్యవరం కూడలి, మడపాం టోల్ గేట్‌ల వద్ద వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

నివేదిక అందజేయాలి

సారవకోట: మండలంలోని మూగుపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చౌదరి లక్ష్మీనారాయణ ఎన్నికల కోడ్ ఉల్లంఘించటంపై నరసన్నపేట ఆర్వో టీవీఎస్ రామ్మోహనరావు నివేదిక అందజేయాలని ఆదేశించారని సారవకోట ఎంపీడీఓ రాంబాబు బుధవారం తెలిపారు. నివేదిక ఆధారంగా ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు ఉంటాయన్నారు.

జనమే మా బలం..
జగనన్నే మళ్లీ సీఎం

- దొంగలంతా ఏకమై కూటమి కట్టారు
- ప్రజలంతా ఏకమై సీఎం జగన్‌కు పట్టం కడతారు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి



పోలాకి: వనవిష్ణుపురంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



నరసన్నపేట: కామేశ్వరిపేటలో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: కర్షకుడితో కరచాలనం చేస్తున్న రెడ్డి శ్రావణ్

పోలాకి: రాష్ట్రంలో దొంగలంతా ఏకమై కూటములు కడితే, జనమంతా ఏకమై జగన్‌కు పట్టంకట్టేందుకు సిద్ధంగా ఉన్నారని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం ఆయన స్వగ్రామం మబగాం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వనవిష్ణుపురంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జనమే మాబలం..జగనన్నే మళ్లీ సీఎం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడిగా దేశ చరిత్రలోనే తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సీఎం జగన్ దక్కించుకున్నారన్నారు. నేడు ఏ సర్వేలో చూసినా విజయావకాశాల్లో ముందువరుసలో ఉన్నామన్నారు. చంద్రబాబు కుటిల రాజకీయాలకు కాలం చెల్లిందన్న విషయం 2019లోనే నిరూపితమైనందన్నారు. టీడీపీ నాయకులు గతంలో చేపట్టిన ఒక్క మంచి సంక్షేమ పథకాన్ని చెప్పగలరా..? అని ప్రశ్నించారు. తొలిత మబగాంలో గ్రామదేవతకు, రాళ్లపాడు అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. తలసముద్రం, ఈదులవలస, దీర్ఘాశి, కింజరాపువానిపేట, పోలాకి, గంగివలస, చెల్లాయివలస, అంబీరుపేట, సుసరాం, ప్రియాగ్రహారం, బెలమర, పిన్నింటిపేట, బొద్దాంలలో దారిపొడవునా అభిమానులు కృష్ణదాస్‌కు స్వాగతం పలుకుతూ మద్దతు తెలియజేశారు. వనవిష్ణుపురంలో యువత పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుతూ తీన్మార్ డాన్స్‌లతో సందడిచేశారు. వనవిష్ణుపురంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన యువతకు శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ భైరాగినాయుడు, నరసన్నపేట, జలుమూరు ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపి, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, వైస్ ఎంపీపీలు కోట అప్పారావు, కలగదండు తాతారావు, బొద్దాం సర్పంచ్ బెండి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు ధర్మాన రాందాస్, లండ యర్రయ్య, పాగోటి అప్పారావునాయుడు, బగ్గు రామకృష్ణ, చింతు రామారావు, పాగోటి రాజారావు, బచ్చు ఆదినారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యాన్ని నిలబెట్టండి..

నరసన్నపేట: అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమం అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన మళ్లీ వచ్చేలా ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని కామేశ్వరిపేట, వెంకటాపురం, కొల్లవానిపేట, కొత్త పోలవలస, నర్సింగరాయుడుపేట, పాలకొండపేట, జల్లువానిపేటల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన అందించారని, మళ్లీ జగనన్న సీఎం అయితేనే యథావిధిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మవద్దని, స్వార్థపూరితంగా ఏర్పాటైన కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, కామేశ్వరిపేట సర్పంచ్, ఎంపీటీసీ వాకముళ్ల రాధిక, కోట ఉమ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

పాతపట్నం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని చంగుడి గ్రామంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలతో లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, ఎంఎస్‌ఎం డైరెక్టర్ వెంకటరమణ, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అప్పన్న, కార్యదర్శి జి.రాము, ఎంపీటీసీ గోపి, పార్టీ నాయకులు ప్రహల్లాద పుల్లాయ్, తిరుమలరావు, ఎం.అప్పలనాయుడు, పనుకు మోహన్, తూలుగు ప్రవీణ్, నేతాజీ పాల్గొన్నారు.

గుడ్‌మార్నింగ్.. హిరమండలం

హిరమండలం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతిని మరోసారి గెలిపించాలని ఆమె తనయుడు, యువ నాయకుడు శ్రావణ్ కోరారు. గుడ్‌మార్నింగ్ హిరమండలం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వాకింగ్ చేస్తున్నవారిని, పలువురు వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులను పలకరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటువేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, నాయకులు వంగపల్లి చిన్నారావు, వెలమల బాలరాజు, లుకలాపు ప్రసాద్, వంజరాపు చిరంజీవి, బూడి అప్పన్న, ఎందవ ప్రసాద్, విష్ణు ప్రసాద్ పండా, మీసాల రామారావు, రెడ్డి జగదీశ్వరరావు, నక్క ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన..

కొత్తూరు: పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన అందించిన సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఓం శ్రీకృష్ణ ప్రజలను కోరారు. మండలంలోని మాకవరం, కర్లి, కుద్దిగాం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, గార మోహన్‌రావు, పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, కలమట రమేష్‌బాబు, ప్రచార కార్యదర్శి పంకజ దాస్, పీఏసీఎస్ డైరెక్టర్ గార రాజులునాయుడు, లోతుగెడ్డ రవికుమార్, పి.నాయుడు, ప్రేమకుమార్, సొంట్యాన జనార్దనరావు, బి.రవి, సేపాన అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం: చంగుడిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: మాకవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ, నాయకులు

ఎన్నికల కోడ్‌పై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఆర్వో రామ్మోహన్‌రావు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల కదలికలు, ఇతర చోట్ల ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై దృష్టి సారించాలని ఆర్వో రామ్మోహన్‌రావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంసీసీపై సిబ్బందితో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ 144 సెక్షన్ అమలులో ఉందని, ఎక్కడ ఎటువంటి సమావేశాలు జరిగినా విధిగా అనుమతి తీసుకోవాలన్నారు. కోడ్ ఉల్లంఘనపై నిఘా పెంచాలన్నారు. యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలన్నారు. నరసన్నపేట తహసీల్దార్ పి.కానకారావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి విగ్రహం

సారవకోట: మండలంలోని కోదడ్డపనస గ్రామ స్వయంభూ అయ్యప్ప స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి నాడు ఉత్తర నక్షత్ర పూజ అనంతరం వచ్చే బుధవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉపాధి లక్ష్యాలు చేరుకోవాలి

మెళియాపుట్టి: ఉపాధి లక్ష్యాలను చేరుకోవాలంటే జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి 100 రోజుల పని దినాలను పనిచేయాలని ఎంపీడీఓ భాస్కరరావు అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో బుధవారం సమీక్షించారు. పంచాయతీలలో జాబ్‌కార్డుల మేరకు రెండింతల పనులు గుర్తించి అంచనాలు తయారు చేయాలన్నారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఎక్కువమంది వేతనదారులు 10, 15 రోజులు మాత్రమే పనులకు హాజరవడం వల్ల మండలం పెర్ఫార్మెన్స్ తగ్గుతుందని, దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టి సారించాలన్నారు. పనులు చేసే సమయంలో సమయపాలన పాటించడం తప్పనిసరి అని, కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ, సాంకేతిక, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు

హిరమండలం: ప్రత్యేకావసరాలగల చిన్నారులకు ఫిజియోథెరపీ వరమని ఐఈఆర్టీ వైద్యాధికారి గ్రేస్ శాంతి అన్నారు. మండలంలోని భవిత కేంద్రంలో ప్రత్యేకావసరాల గల చిన్నారులకు బుధవారం ఫిజియోథెరపీ నిర్వహించారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయని, వైకల్యాన్ని అధిగమించవచ్చన్నారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా వ్యాయామం చేయించాలన్నారు. సిబ్బంది సీతంనాయుడు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

హిరమండలం: మండలంలోని పిండ్రువాడ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు ఫేజ్-2లో భాగంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులను మండల ఇంజనీర్ కె.రామారావుతో కలిసి ఎంఈఓ కె.రాంబాబు బుధవారం పరిశీలించారు. అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. బాధ్యతగా వ్యవహరించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవనాలు అందుబాటులో తేవాలన్నారు. మిగతా పెండింగ్ పనులు సైతం పూర్తిచేయాలన్నారు. నాణ్యతకు, నిబంధనలకు పెద్దపీట వేయాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కొత్తూరు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు, ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్‌లు అన్నారు. మండలంలోని కర్లెమ్మ వద్ద ఏర్పాటు చేసిన అంతర రాష్ట్ర చెక్ పోస్టు వద్ద వాహనదారులతో సమావేశం నిర్వహించారు. మద్యం సేవించి, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దన్నారు. రోడు భద్రతా నియమాలు పాటించని వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట తీసుకురావాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



పాతపట్నం: సీది గ్రామంలో మానవహారం నిర్వహించిన మహిళలు, సచివాలయ సిబ్బంది



ఎల్.ఎన్.పేట: మల్లికార్జునపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ రాణి అమ్మాజీ, తదితరులు



హిరమండలం: ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ సుధాకర్



సరుబుజ్జిలి: గోనెపాడులో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు

పాతపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వై.ఎస్.వి.వి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని సీది గ్రామంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై బుధవారం డ్వాక్రా మహిళలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఏపీఎం మనోరత్నం, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో..

ఎల్.ఎన్.పేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ ఎస్.రాణి అమ్మాజీ అన్నారు. మండలంలోని తురకపేట, మల్లికార్జునపురం గ్రామాల్లో బుధవారం గ్రామస్తులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్ఐ గవరయ్య, వీఆర్వోలు ఎల్.తిరుమలరావు, రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు విలువ తెలుసుకోవాలి

సరుబుజ్జిలి: ఓటు విలువను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని వెలుగు ఏపీఎం కమలకుమారి పాండ్యన్ తెలిపారు. మండలంలోని గోనెపాడు, మూలసవలాపురం గ్రామాల్లో ఓటు హక్కుపై బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వెలుగు సీసీ కూన రోజాలత పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం..

హిరమండలం: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని తహసీల్దార్ బి.సుధాకర్ అన్నారు. ఎం.అవలంగి, సవర చొర్లంగి గొట్ట గ్రామాల్లో బుధవారం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు.

నేడు సారవకోటలో ఎన్నికల ప్రచారం

సారవకోట: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం నరసన్నపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

కళాకారుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న రాష్ట్ర సాహిత్య అకాడమి డైరెక్టర్ మోహన్‌రావు

ఆమదాలవలస: కళాకారుల సంక్షేమానికి, కళారంగం అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తానని రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ జె.జె.మోహన్‌రావు అన్నారు. ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవం సందర్భంగా ఆమదాలవలస కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు టీకే త్రినాథరావు అధ్యక్షతన బుధవారం ఆమదాలవలస పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. తొలిత పేద కళాకారులకు చేయూతగా సంఘం తరపున కొంత మందికి ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కళాకారులను కొంతమందిని ఎంపిక చేసి వారికి ప్రతినెలా కొంతమొత్తాన్ని పెన్షన్ రూపంలో అందించేందుకు తీర్మానం చేసి ఆ మొత్తాన్ని అందజేశారు.

బలరాముడి పాత్రలో బొడ్డేపల్లి

ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శశిరేఖ పరిణయం నాటకంలో బలరాముడి పాత్రలో బొడ్డేపల్లి జనార్దనరావు మాస్టారు అలరించారు. అభిమన్యుడుగా బగాది శ్రీనివాసరావు, శశిరేఖగా కల్యాణి, హరిచంద్రుడిగా దువ్వారపు ఎరయ్య నటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, కళాకారుల సంఘ ప్రధాన కార్యదర్శి బగాది వెంకటరావు, కోశాధికారి కొంచాడ రామారావు, బంకుపల్లి శ్రీరామచంద్ర మూర్తి శర్మ, జె.కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో..
దూకులపాడు

- పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పన
- గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అభివృద్ధి ఇలా..

- దూకులపాడు పంచాయతీలో రూ.2.10 కోట్లతో అభివృద్ధి
- గొట్టిపల్లి పంచాయతీలో రూ.2.39 కోట్లుతో అభివృద్ధి
- 91 ఇళ్లు మంజూరు
- డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా రూ.4.69 కోట్ల లబ్ధి



దూకులపాడులో నిర్మించిన సచివాలయం

నరసన్నపేట: దూకులపాడు సచివాలయం పరిధిలోని గ్రామాలు అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిలో ముందున్నాయి. గత టీడీపీ పాలనలో ఎంతో నిర్లక్ష్యానికి గురైన ఈ గ్రామాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూపురేఖలు మారాయి. ఈ సచివాలయం పరిధిలో తండ్యాలవానిపేట, వస్త్రపురి కాలనీ, గొట్టిపల్లి, రెడ్డికిపేట, యాతపేట, ఎస్సీ కాలనీ ఉన్నాయి. గతంలో మంచినీరు, కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేవి కాదు. జన్మభూమి కమిటీల పెత్తనం అధికంగా ఉండేది. ప్రస్తుతం కుల, మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయి. దూకులపాడు, గొట్టిపల్లిలో స్కూల్స్ రూపురేఖలు మారాయి. గొట్టిపల్లి అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణంలో ఉంది. రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, మంచినీటి సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించారు. ప్రధానంగా రోడ్లు ఎంతో మెరుగుపడ్డాయి. మారుమూల గ్రామమైన దూకులపాడుకు కొద్ది నిమిషాల్లో చేరుకోవచ్చు. గొట్టిపల్లి, రెడ్డికిపేటలో కూడా సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టారు. గడిచిన 30 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో ఈ ఐదేళ్లలో అంతకంటే ఎక్కువ అభివృద్ధి జరిగిందని స్థానికులు, దూకులపాడు, గొట్టిపల్లి సర్పంచ్‌లు అల్లు అసిరినాయుడు, అవ్వ రవీంద్రనాద్ అంటున్నారు.



యాతపేటలో ఏర్పాటు చేసిన మంచినీటి బోరు, ట్యాంకు



సుందరంగా నిర్మాణమైన దూకులపాడులోని ప్రాథమికోన్నత పాఠశాల



రెడ్డికిపేట మార్గంలో నిర్మించిన సీసీ డ్రెయిన్



నిర్మాణ దశలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం



దూకులపాడులో రూ.5 లక్షలతో నిర్మించిన స్వరధామం